క్లుప్తంగా

పంటల పరిశీలన



పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిన్నశివునూర్‌లో రైతుల పత్తి పంటలను వ్యవసాయఅధికారి హరిప్రసాద్ గురువారం సందర్శించారు. పత్తి పంటలో రసం పీల్చే పచ్చదోమ ఉధృతిని గుర్తించి పంటలోని నీటి నిల్వలను తొలగించుకోవాలని సూచించారు.

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో గురువారం ఏఓ రాజేశ్ కుమార్ పత్తి పంటను పరిశీలించారు.

నియామకపత్రం అందజేత



నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

శివ్వంపేట(నర్సాపూర్): మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడిగా మండలంలోని దంతన్‌పల్లికి చెందిన ములుగు నాగేశ్వర్‌రావుకు నియమకపత్రాన్ని గురువారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అందజేశారు. సందర్భంగా నాగేశ్వర్‌రావుని పలువురు ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో అభివృద్ధి పనులు చేసేందుకు పీఆర్ డిప్యూటీఈఈ అమరేశ్వర్ స్థలాన్ని పరిశీలించారు. సర్పంచ్ రాజేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తాతో కలిసి పాఠశాల, కబ్రస్థాన్ వద్ద ప్రహరీ నిర్మాణం, పీర్ల షెడ్డు మరమ్మతులు, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన ఎర్ర లక్ష్మికి కల్యాణలక్ష్మి చెక్కును తహసీల్దార్ శ్రీనివాస్‌రావు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అంతకు ముందు మనోహరాబాద్ తహల్దార్‌గా శ్రీనివాస్‌రావు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేణుకుమార్, తూప్రాన్ పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఉప తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ దీక్షిత్ ఆయన్ను సన్మానించారు.

సీత్లాభవాని వేడుకలు



నైవేద్యాలను తీసుకెళ్తున్న గిరిజన మహిళలు

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల తండాలోని గిరిజనులు గురువారం సీత్లాభవాని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గోమాతకు పూజలు చేసి అనంతరం నెయ్యి, పాలు, పెరుగు, బెల్లంతో వండిన తీపి పదార్థాలకు అమ్మవారికి సమర్పించారు. అనంతరం వారు నృత్యం చేశారు. కార్యక్రమంలో తండా నాయకులు జీవ్లానాయక్, బుజ్జి, బాల్యా, సర్దార్‌నాయక్, కంలియా, తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న కళాశాల భవనం



అల్లాదుర్గం(మెదక్): కళాశాల భవనం నిర్మించి ఆరేళ్లు.. కానీ నిర్మించిన ఏడాదికే భవనం గోడ పెచ్చులూడిపోతున్నాయి. తరగతి గదిలో గోడ పెచ్చులు ఉండటంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ సంఘటన అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం చోటు చేసుకుంది. విద్యార్థులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లాదుర్గం జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించేందుకు 2016లో ప్రభుత్వం రూ.2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆరేళ్లకు భవనం పూర్తయింది. జూన్ 2022లో మంత్రి హరీశ్‌రావు భవనాన్ని ప్రారంభించారు. భవనం ప్రారంభించి ఏడాదికే సెకండియర్ ఎంపీసీ తరగతి గది గోడ పెచ్చులుడిపడ్డాయి. ఏ ప్రమాదం జరగలేదని సిబ్బంది చెప్పారు.



దుంపలకుంట చౌరస్తా దారి దుస్థితి



అధ్వానంగా రంగంపేట - కోనాపూర్‌కు వెళ్లే రోడ్డు

ఈ దారుల్లో వెళ్లేదెలా ?

కొల్చారం(నర్సాపూర్): ఇక్కడ బురదమయం, గుంతలు పడి కంకరమయంగా కనిపిస్తున్న రెండు దారులు మండలంలోని ప్రధాన రహదారులను కలుపుతూ ఉన్న అంతర్గత రోడ్లు. మొదటి చిత్రంలోని రహదారి మెదక్-జోగిపేట పీడబ్ల్యూ డీ రోడ్డును కలుపుతూ ఎనగండ్ల పంచాయతీ దుంపలకుంట చౌరస్తా నుంచి కౌడిపల్లికి వెళ్లే రహదారి. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారింది. మరోవైపు కన్పిస్తుంది అదే పీడబ్ల్యూడీ రోడ్డును కలుపుతూ రంగంపేట మీదుగా కోనాపూర్ వెళ్లే దారి. ఈ దారిని మరమ్మతుల కోసం నెల రోజుల క్రితం తవ్వి వదిలేశారు. ఈ రెండు దారుల్లో వెళ్లలేక ప్రజలు, ప్రయాణికు లు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ అధ్యక్షుడు.. మాకొద్దు

అధిష్టానికి బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

తూప్రాన్: పార్టీని ప్రగతి పథంలో తీసుకెళ్లాల్సిన మండలాధ్యక్షుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని గురువారం మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ అధ్యక్షుడు మాకొద్దుంటూ అధిష్టానికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, కిష్టారెడ్డి, సత్యనారాయణగౌడ్, వెంకటేశ్, సర్పంచ్‌లు వెంకటరాంరెడ్డి, సత్యనారాయణ, భగవన్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రజాప్రతినిధులు, నాయకులు

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి

జిల్లా వ్యాప్తంగా గురువారం సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, రైతులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయడంపై గురువారం మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.



శివ్వంపేట: ఉసిరికపల్లి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



నర్సాపూర్‌లో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అల్లాదుర్గం(మెదక్): కాయిదంపల్లిలో..



వెల్దుర్తిలో..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



మెదక్ మున్సిపాలిటీ: సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు



రామాయంపేట(మెదక్): రామాయంపేటలో..



నిజాంపేట(మెదక్): వెంకటపూర్ కె గ్రామంలో..



హవేళీఘనపూర్ మండల కేంద్రంలో..



చేగుంటలో..

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, పాల్గొన్నారు.



మెదక్: నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న నాయకులు



మనోహరాబాద్(తూప్రాన్): రామాయపల్లిలో..



రామాయంపేటలో..



కౌడిపల్లిలో ..



నర్సాపూర్ రూరల్: లింగాపూర్ లో...

తల్లిపాలతోనే బిడ్డలకు ఆరోగ్యం



శివ్వంపేట(నర్సాపూర్): సీతారం తండాలో..



చేగుంట(తూప్రాన్): తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న శైనీసువర్ణ

జిల్లా వ్యాప్తంగా గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

హవేళీఘనపూర్: ఎమ్మెల్యే శేరి సుభాశ్‌రెడ్డి కృషితో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం హవేళీఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

◆ **పరీక్షలకు ప్రత్యేక బస్సులు**

నర్సాపూర్: ఈ నెలలో జరుగనున్న కంబైన్డ్ కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు ఆర్టీసీ డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ సుధ తెలిపారు. ఈ పరీక్ష ఈనెల 5, 10, 11, 12, 13 తేదీల్లో ఉందన్నారు.

◆ **ఆరు నెలలుగా అందని చార్జీలు**

నర్సాపూర్: రాష్ట్ర మైనార్టీ పాఠశాలకు చెందిన విద్యార్థుల దుస్తులు ఉతికినా.. ఆరు నెలలుగా తనకు ఇవ్వాల్సిన డబ్బులు ప్రభుత్వం నుంచి రాలేదని పట్టణానికి చెందిన చాకలి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని రాష్ట్ర మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల, కాలేజీకి చెందిన విద్యార్థుల దుస్తులు ఉతుకుతానని, తనకు రావాల్సిన దోబీ చార్జీలు ఆరు నెలలుగా అందక తాను ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని చెప్పారు.

◆ **తండా రోడ్డుకు మరమ్మతులు**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మహ్మద్ నగర్ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మగడ్డ తండా రోడ్డు మరమ్మతులు చేపట్టడానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాలి అనిల్‌కుమార్ ముందుకొచ్చారు. పక్షం రోజుల క్రితం తండాకు చెందిన ఓ చిన్నారి మృతికి రోడ్డు సరిగా లేకపోవడమే అని తెలుసుకున్న అనిల్‌కుమార్ సొంత డబ్బులతో తండాకు రోడ్డుకు మరమ్మతులు చేయించారని మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి తెలిపారు. శ్రీనివాస్, మహేందర్‌గౌడ్, గోప్యనాయక్, సురేశ్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ **వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి**

మనోహరాబాద్(తూప్రాన్): పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలని, సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని జిల్లా వెటర్నరీ వైద్యుడు విజయశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాళ్లకల్‌లో పశువులకు గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

◆ **ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలి**

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహించబడుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణను గురువారం మండల విద్యాధికారి నీలకంఠం పరిశీలించారు. అభ్యసన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నర్సింలు, అంసాన్‌పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, ఆర్పీలు, సీఆర్పీలు, పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్‌ను గెలిపించండి**

పెద్దశంకరంపేట(మెదక్): వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కార్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేటలో రైతు, యువత డిక్లరేషన్ పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం బద్దారం గ్రామానికి చెందిన కార్యకర్త కృష్ణ మృతి చెందడంతో అతని కుమారుడు ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నందున, పదో తరగతి వరకు ఆ విద్యార్థికి సంబంధించిన ఫీజు మొత్తం తానే భరిస్తానని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, సర్పంచ్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

◆ **బీమా చెక్కు పంపిణీ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కంచన్‌పల్లిలో మృతుడి తల్లికి శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగేంద్రబాబు, ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి రూ 13.91లక్షల బీమా చెక్కును గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన దుంపల మల్లేశం శ్రీరాంలైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ తీసుకోగా, జూన్ నెలలో రోడ్డు ప్రమాదంలో అతనితో పాటు భార్య, కూతురు మృతి చెందాడు. దీంతో డీఓ రాయిగిరి ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ డబ్బులు రూ. 13.91లక్షలు మృతుడి తల్లి బూదమ్మకు అందించారు. సర్పంచ్ రజనీసుధాకర్, ఎంపీటీసీ శివ్వయ్య, మేనేజర్ రత్నాకర్, డీఓ రాయగిరి, నాయకులు పాల్గొన్నారు.

◆ **ఉన్నత చదువులు చదవాలి**

శివ్వంపేట(నర్సాపూర్): ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండలంలోని చండి ఉన్నత పాఠశాలకు ల్యాప్‌ట్యాప్ అందజేశారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు ల్యాప్‌ట్యాప్‌లు అందిస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మెహరబేగం, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. శివ్వంపేటకు చెందిన కూలి మియ్యడి రాము గుండెపోటుతో మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల నగదు అందజేశారు.

◆ **మనోధైర్యం కల్పించేందుకే కార్డన్ సెర్చ్‌లు**



వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని చెర్లపల్లి గ్రామంలో గురువారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తూప్రాన్ సీఐ శ్రీధర్ పర్యవేక్షణలో సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్ఐలు, సుమారు 50 మంది సిబ్బంది గ్రామంలోని ఇళ్లలో తనిఖీ చేయగా 25 ద్విచక్ర వాహనాలు నంబర్ ప్లేట్లు, సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలో వెల్దుర్తి, తూప్రాన్, మనోహరాబాద్ ఎస్ఐలు మదుసూధన్‌గౌడ్, శివానందం, కరుణాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

◆ **వెంకట్రావుపల్లిలో..**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో రామాయంపేట సీఐ లక్ష్మీబాబు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు, చాలన్ పెండింగ్ ఉన్న 20 ద్విచక్ర వహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట, నిజాంపేట, రామాయంపేట-2 ఎస్ఐలు నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

◆ **కుర్చీలు, క్రీడా సామగ్రి అందజేత**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు జన్మదినం సందర్భంగా గురువారం జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అంగన్‌వాడీకి రూ.20 వేల విలువ గల కుర్చీలు, ఫర్నిచర్ అందజేస్తానని చెప్పారు. శంకర్ తండాకు చెందిన క్రీడాకారులకు పలు క్రీడా సామగ్రి అందజేశారు.

◆ **అచ్చన్నపల్లిలో గడపగడపకు త్రిషమ్మ**

టేక్మాల్(మెదక్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు త్రిషమ్మ కార్యక్రమాన్ని గురువారం టేక్మాల్ మండలంలోని అచ్చన్నపల్లిలో నిర్వహించారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుకున్నారు. ఇందులో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

◆ **హవేళీఘనపూర్ ఎస్ఐగా ఆనంద్‌గౌడ్**

హవేళీఘనపూర్: కామారెడ్డి జిల్లా బిక్కనూర్ ఎస్‌గా పని చేసిన ఆనంద్‌గౌడ్ బదిలీపై వచ్చి హవేళీఘనపూర్ ఎస్ఐగా గురువారం బాధ్యతలు చేపట్టారు. హవేళీఘనపూర్ ఎస్ఐగా పని చేసిన శేఖర్ సీఐగా ప్రమోషన్ రావడంతో ఆయన స్థానంలో ఆనంద్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.

◆ **మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించాలి**

నర్సాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండడం లేదని తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ ఆరోపించారు. ఆయన గురువారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆయన వెంట రెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

◆ **రామాయంపేట తహసీల్దార్‌గా సున్నీసాబేగం**

రామాయంపేట(మెదక్): రామాయంపేట తహసీల్దార్‌గా గియా సున్నీసాబేగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన అబ్దుల్ మన్నాన్ మెదక్ బదిలీపై వెళ్లారు.

◆ **శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

పెద్దశంకరంపేట (మెదక్): మండలంలో కొనసాగుతున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది పశు వైద్య సిబ్బంది సూచించారు. గురు వారం మండల పరిధిలోని ఉత్తు లూర్ గ్రామంలో పశువులకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యాధి నిరోధక టీకాలను అందజేశారు.

◆ **ఈటలను కలిసిన అఖిలపక్ష ప్రతినిధులు**

రామాయంపేట(మెదక్): రామాయంపేట రెవెన్యూ డివిజన్ మంజూరు విషయమై సహకరించాలని బీజేపీ ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌కు పట్టణానికి చెందిన అఖిలపక్షం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు అఖిలపక్షం ప్రతినిధులు ఈటల స్వగృహంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.

◆ **ప్రభుత్వం పరిహారం ఇస్తుంది**



శివ్వంపేట(నర్సాపూర్): ఔటర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని కొంతన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఔటర్‌రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధర ప్రకారం భూములు కోల్పోతున్న తమకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాంతంలోని భూములు సెల్‌డీల్ ప్రకారం జరిగిన దాని బట్టి మూడు రెట్లు ప్రభుత్వం పరిహారం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఆర్ఐ కిషన్ తదితరులు ఉన్నారు.

◆ **గోకార్ట్ ట్రాక్ ఏర్పాటు అభినందనీయం**

నర్సాపూర్: నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం కాలేజీ ఆవరణలో గోకార్ట్ ట్రాక్ ఏర్పాటు చేయడాన్ని ఎస్మ్యాక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జయవర్ధన్‌రెడ్డి ప్రశంసించారు. ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఐపెక్-2023 కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబె, డీన్ డాక్టర్ మురళీకృష్ణ, ఆయా విభాగాల హెచ్ఓడీలు డాక్టర్ వరుస్, డాక్టర్ ఉన్నారు.